చిత్రభూమి

శ్రీ అక్కినేని అమెరికా పర్యటన సమాప్తి

లండన్‌కు పయనం

అమెరికాపర్యటనచేస్తున్న శ్రీఅక్కినేని నాగేశ్వరరావుకు హామింగ్టన్‌లో హోవర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న భారతీయ విద్యార్థి సంఘం సన్మానంచేసింది. అమెరికా పర్యటనం ఆహ్వానంపై ఆ దేశానికి వెళ్లిన శ్రీ అక్కినేని మొన్న 19వ తారీఖున తమ పర్యటనను పూర్తిచేసుకుని లండన్‌కు వెళ్లారు.

వీరి పర్యటన జ్ఞాపకార్థం వాషింగ్టన్‌లో నివసిస్తున్న భారతీయులు అందరూకలసి వాషింగ్టన్ సమీపంలో శ్రీమతి ఋతువుకు పరిచయించేక ఒక అపురూప త్రిమత్రవర్ణ చిత్రాన్ని బహూకరించారు. భారతరాయబార కార్యాలయం ఆర్థిక వ్యవహారాల విభాగ కార్యదర్శి భార్య శ్రీమతి పి. మాధవరావు ఈ చిత్రాన్ని చిత్రించారు.

హోవర్డ్ విశ్వవిద్యాలయం భారతీయ సంఘంలో నూటపదిమంది భారతీయ విద్యార్థులున్నారు. న్యూఢిల్లీకి చెందిన సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థి శ్రీ జె. పి. నెహగాల్ ఈ సంఘానికి అధ్యక్షుడు. పన్నాహోత్సవంతర్వాత "అమరాధ" హిందీచిత్రాన్ని ప్రదర్శించారు.

న్యూయార్క్‌లో జరుగుతున్నవరల్డ్ ఫెయిర్‌ను, మిత్రులను ఒక వారం రోజులపాటు చూశారు.

క్రిందటి సోమవారంనాడు లండన్‌కు బయలుదేరి వెళ్ళారు. దూరప్రాచ్యంలో కొన్ని పట్టణాలను కూడా సందర్శించి శ్రీ అక్కినేని జూన్ మాసాంతానికి మద్రాసు చేరుకుంటారు.

"అమెరికాలో థియేటర్ కార్యకలాపాలు నన్ను చకితుణ్ణి చేశాయి. ఈ నా పర్యటన నాలో ఒక విచిత్రమైన అనుభూతిని కల్గించింది. ఇందుకు నాకు ఎంతో సంతోషంగా వుంది" అని తమ పర్యటనానంతరం ఒక ఇంటర్వ్యూలో ఆయన అన్నారు.

అమెరికన్ విశ్వవిద్యాలయాలలో జరుగుతున్న లలితకళల కార్యక్రమాలు నన్ను బాగా ఆకర్షించాయి. వక్తృత్వం, అనువాదం, నిర్మాణం, దర్శకత్వం, చిత్రలేఖనం, శిల్పశాస్త్రం డిజైనింగు, టెలివిజన్, ఇతర చలన చిత్ర సాంకేతిక రంగాలలో తనువందర్శించిన విశ్వవిద్యాలయాల్లో మాటికి ఎనభయివంతులు శిక్షణనిస్తున్నాయి. "వినోదం లేనిదేజీవితమేలేదనే" సత్యాన్ని విశ్వవిద్యాలయాలు గుర్తించి, లలిత కళలకు ఈవిధమైన ప్రాధాన్యత ఇచ్చాయి. కొన్ని విశ్వవిద్యాలయాలలో కొన్ని తరగతులకు కూడా నేను హాజరయ్యాను. అవి నాకు ఎంతో మార్గదర్శకం అయ్యాయి" అని శ్రీ అక్కినేని వివరించారు.

శ్రీ నాగేశ్వరరావు తమ పర్యటన కాలంలో థియేటరు బృందాలు, పాముఖాయక థియేటరు కార్యక్రమాలను పరిశీలించడంలో ఎక్కువ గడిపారు. ప్రభుత్వ సహాయంతో నిర్వహింపబడుతున్న ప్రసిద్ధ కార్టర్ థియేటర్ (అలింగ్‌టన్), (వర్జీనియా)లో ఒక నాటకాన్ని చూశారు. అమెరికన్ థియేటరుకోసం పాటుబడ్డ వారికి ఈ కార్టర్ థియేటరు ప్రతిఏడాది ఒక అవార్డునిస్తుంది. 1939లో మొదటి అవార్డు లారెట్ టేలర్ అనేనటికి లభించింది. ఈ సంవత్సరం డేవిడ్ మెర్రిక్ అనే నిర్మాతకు ఇవ్వబడింది.

అక్కినేనిని ఆకర్షించిన మరొక విషయం, కార్టర్ థియేటరు వారిచ్చే స్కాలర్‌షిప్పు. ప్రతిఏడాది ఒక యువ నటీనటులకు ఇవ్వబడే ఈ స్కాలర్‌షిప్పు ద్వారా థియేటరు కంపెనీలో ఉద్యోగాలు లభిస్తాయి.

అమెరికాను వదిలి వెళ్లడానికి తీర్పాట్లుచేసుకుంటూమరొక వేలయినా ఇక్కడ వుండాలనిపిస్తోందని నాగేశ్వరరావు అన్నారు అమెరికన్ల ఔన్నత్యపు సౌహార్దతలకు ఆయనను స్థులయ్యారు. "మనస్సులో వున్నదున్నట్టు నిస్పాక్షికంగా చెప్పే మనసులు ఒక వ్యక్తిపై సదభిప్రాయం కల్గిందంటే మనస్సువిప్పి అన్నీ చేస్తేస్తారు" అన్నారు.

నేను వెళ్ళిన ప్రతిచోట అమెరికన్లు, భారతీయులు ఎంతో ఆదరంతో నన్ను ఆహ్వానించారు. ఒక్కొక్కప్పుడు వారి ఆహ్వానాలను అంగీకరించి వెళ్ళడం ఇబ్బందితో కూడిన పనిగాకూడ అయ్యేది అమెరికాలో భారతీయ విద్యార్థులను కలుసుకోవడం నాకు చాలా సంతోషాన్ని కల్గించిందని ఆయన అన్నారు

* * *

బాఫీ

ముకుల్ మువీస్ వారు ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న "బాఫీ" చిత్రంలోని ఒక పాట గతవారం రికార్డు చేయడమైంది. పాటను మజరూహ్ సుల్తాన్‌పురి వ్రాసారు. సంగీతాన్ని చిత్రగువ్వ సమకూర్చారు. ఇందులో దిలీప్‌కుమార్, లీలా నాయుడు, విజయాచౌదరి, ముంతాజ్, నిర్ధూ, జగదీప్ నటిస్తున్నారు. దర్శకుడు రామదయాల్.

* * *

రుస్తుమ్-ఎ-రోమ్

సంగ్రామ్ చిత్రవారి "రుస్తుమ్-ఎ-రోమ్" డీలక్స్ ఫిల్మ్స్ ద్వారా విడుదలకు సిద్ధంగా వుంది. ఇందులో దారాసింగ్, విజయచౌదరి, ఇందిర, సుందర్, రాజిన్, అజార్, అంతర్జాతీయ మల్లయోధులు కొంతమంది నటించారు. రాజ్‌దేవ్ నిర్మించిన ఈ చిత్రానికి దర్శకుడు గాధాశాంత్ సంగీత దర్శకుడు సురేష్.

* * *

ఏ జిందగీ కితనీ హసీన్ హై

నిర్మాతదర్శకుడు ఆల్. కె. నయ్యర్ ఈస్ట్‌మన్ కలర్ చిత్రం దగ్గర దగ్గర సగం వరకు నిర్మాణం పూర్తి అయినది జాయ్‌ముఖర్జీ, సయిరాబాను, సయిదా ఖాన్ మొదలగువారు నటిస్తున్నారు. సంగీత దర్శకుడు రవి.

మాస్టారమ్మాయి

కనకలక్ష్మి వారి 'మాస్టారమ్మాయి' చిత్రం రామకృష్ణ పిక్చర్స్ ద్వారా విడుదలకు తయారుగా వుంది. ఇందులో రవికుమార్, రమణారెడ్డి, బాలకృష్ణ, ఎల్. విజయలక్ష్మి మొదలైన వారు నటించారు దర్శకుడు శ్రీధర్.

* *

దొంగను పట్టినదొర

శ్రీదేవి ప్రొడక్షన్స్ వారి తెలుగు చిత్రం "దొంగను పట్టినదొర" పూర్ణా పిక్చర్స్ ద్వారా విడుదలకు కాబోతోంది. ఇందులో ఎం. జి. రామచంద్రన్, బి. సరోజాదేవి, ఎస్. వి. రంగారావు, కె. యే. కన్నాంబ నటించారు. తోట మహాలక్ష్మారావు నిర్మించిన ఈ చిత్రానికి మాటలు, పాటలు అనిశెట్టి వ్రాశారు. సంగీత దర్శకుడు కె. వి. మహాదేవన్, దర్శకుడు [illegible]

రిపబ్లిక్ వారి 'బాబ్రీలియుద్ధంలో' భానుమతి

దొరికితే దొంగలు

చందమామ ఫిలిమ్స్ వారి "దొరికితే దొంగలు" చిత్రంలోని కొన్ని ఔట్‌డోర్ దృశ్యాలను గతవారం హైదరాబాదులో చిత్రీకరించారు మూటెంగులో ఎన్. టి. రామారావు, శివరాం, రమణారెడ్డి పాల్గొన్నారు. ఇతర నటీనటులు గుమ్మడి, కాంతారావు, భూతపాత్ర, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, జమున, శారద, రాజశ్రీ, జయంతి, సూర్యకాంతం, పి. సుబ్రహ్మణ్యం దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రాన్ని డి. ఎల్. నారాయణ నిర్మించారు. సంగీత దర్శకుడు రాజేశ్వరరావు, సంభాషణలను పినిసెట్టి వ్రాశారు.

* * *

గాయపడిన నందా

హరేష్ ఖేరా నిర్మిస్తున్న చిత్రం "అబ్ జబ్ పూల్ బనే" లో నందా తన పాటను తానే పాడుతోంది. ఈచిత్రంలో శశికపూర్ నా ఈమెనటిస్తోంది. సంగీత దర్శకులు కల్యాణ్‌జీ ఆనంద్‌జీ అర్థ్యంలో మహమ్మద్ రఫీ నందాల యుగళగీతం ఉమధ్య రికార్డ యింది.

రాజరాజేశ్వరి వారి కొత్తచిత్రంలో కాంతారావు కృష్ణకుమారి

స్టూడియోల నిర్మాణానికి రాజకు పెగా దరఖాస్తులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫిలిం పరిశ్రమాభివృద్ధి కొన్ని పథకాలను రూపొందించిన సంగతి మా పాఠకులకు విదితమే. స్టూడియోలను నిర్మిస్తామంటూ ఇప్పటివరకు డజను మందికి పైగా తమ దరఖాస్తులను ప్రభుత్వానికి పంపించారని తెలుస్తోంది. మరో డజను మంది ఇంకా వివరాలను సేకరిస్తున్నారు. రాష్ట్రంలో చిత్రాలను తీసుకుని ప్రభుత్వం ఇచ్చే యాభై వేల రూపాయలు సబ్సిడీని పద్నాలుగు యోగం చేసుకోడానికి దాదాపు ముప్పైమంది నిర్మాతలు ముందంజ వేస్తున్నట్లు తెలుస్తోంది. వీరిలో బొంబాయికి చెందిన శాంతారాం, కె. ఎ. అబ్బాస్, సోహరాబ్ మోడీ కూడా ఉన్నారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధ శాఖ ఈ దరఖాస్తులన్నిటిని సత్వరంగా పూర్తి చేయడానికి కొన్ని నిబంధనలను రూపొందిస్తోంది.

* * *

శ్రీసత్యనారాయణ మహాత్మ్యం

అశ్వరావ్ ప్రొడక్షన్స్ వారి "శ్రీ సత్యనారాయణ మహాత్మ్యం" నిర్మాణం అతి చురుకుగా సాగుతోంది. అతిత్వరలోనే పూర్తవుతుందని తెలుస్తోంది, ఇందులో ఎస్. టి. రామారావు, కృష్ణకుమారి, కాంతారావు, రేలంగి, చలం, రమణారెడ్డి, సుక్కామల, అల్లురామలింగయ్య, గీతాంజలి, గిరిజ ఇత్యాదులు నటిస్తున్నారు. దర్శకుడు కె. గోపాలరావు, సంగీత దర్శకుడు ఘంటసాల, రసయిత సముద్రాల జూనియర్.

* * *

మరాఠీ చిత్రంలో సుశీల నేపథ్యగానం

సుప్రసిద్ధ తెలుగు నేపథ్యగాయని ఇప్పుడు మరాఠీచిత్రంలో కూడా పాడనున్నది. నారాయణ్‌పేటకి యోగిని నిర్మించబడుతున్న ఒకమరాఠీచిత్రం నిర్మాణ సందర్భంలో ఉమధ్య హైదరాబాద్‌కు వచ్చిన సంగీతదర్శకుడు సి. రామచంద్ర ఈమెను బుక్ చేసినట్లు తెలుస్తోంది.

గీత్‌గాయా పత్థరోనే

నిర్మాత దర్శకుడు వి. శాంతారాం నిర్మిస్తున్న రంగులచిత్ర 'గీత్‌గాయా పత్థరోనే' షూటింగు రాజకమల్ స్టూడియోస్‌లో అతి చురుకుగా సాగుతోంది.

ఈ చిత్రంలో శాంతారాం కుమార్తె రాజశ్రీ కొత్తనటుడు జితేంద్ర ముఖ్య పాత్రలు నిర్వహిస్తున్నారు.

కథానిక :

కవిగారి వివాహం

ఒక వూరు. ఆ వూరిలో ఒక బ్రహ్మచారి. బ్రహ్మచారి పేరు కవిగారు.

కవిగారి అసలి పేరు బహుశః ఆయన కూడ మరచిపోయే వుంటాడు. కవిగారి పేరు కవిగారే.

ఒకొక్కరికి ఆ విధంగా పేరుపడిపోతుంది పల్లెటూళ్ళలో. ఏ పేరు అయినా పరే ఉపహాసారి పెట్టబడిన తరువాత ఇహ ఆ పేరు మారడం అనేది పల్లెటూరి చరిత్రలో ఇంతవరకు లేదు. ఉండబోదు.

ఎల్లమ్మ భర్త పుల్లయ్య అంటే అతను ఎంత గ్రంథసాంగుడయినా, ఏ చరిత్రకారుడు వ్రాసినా అతగాని పేరు ఎల్లమ్మ భర్త పుల్లయ్యే. ఎల్లమ్మ చనిపోయినా ఎల్లమ్మ భర్త పుల్లయ్యే.

బ్రహ్మచారి కవిత్వంవ్రాస్తాడు గనుక కవిగారయాడు. బ్రహ్మ ఎట్లా గో అతగానిని పనిని చేశాడు గనుక బ్రహ్మచారే గనుక పండిత పామరులందరకు అమందానందకరంగా స్వీయ చరితను గానించి కర్ణ పేయం గానిస్తాడు కవిగారు.

కవిగారు కమనీయ గాయకుడు కూడాను. హరికథకుడు. ఈ బ్రహ్మచారి భాగవతకథా కాలక్షేపం కొరకై ఎడామడల దూరంనుంచికూడా దేవుని కల్యాణానికి అందరూ పెద్దలే అయిన కార్యక్రమ నిర్వేతలు ఈ బాల భాగవతరి వారిని వెదక్కొంటూ వస్తారు.

కవిగారు సకాలానికి వెళ్ళి పలక్షణంగా కథ చెప్పి కాంట్రాక్ట్ నాలుగు రూపాయలే కాక, మెచ్చుకోళ్ళు, దుశ్శాలువలు కిరీటాలు-తిరుదావళు లాదివి మూట కట్టుకు మోసుకు తెచ్చుకొంటాడు.

కవిగారి కథా కాలక్షేపాలన్నీ స్వీయ రచనలే. రుక్మిణీ కల్యాణం. సుభద్రా పరిణయం, సీతా-రామ కల్యాణం మొదలయినవెన్నో వ్రాశాడు. అవే మార్చీ మార్చీ చెబుతాడు.

బ్రహ్మచారి మేధావి. అంతకన్న మిన్న ఆయన సహృదయుడు. సరళ స్వభావి. పెద్దలలో పెద్ద. యువకులలో యువకుడు. పిన్నలలో పిన్నగా అందరి మన్ననలు పొందాడు. గ్రామంతలలో ఆయన ఒక నాలుక.

బ్రహ్మదేవుడు ఈ బ్రహ్మచారికి అన్నీ కల్పించాడు కాని అసలు అవసరమయిన ఆస్తిపాస్తులు కల్పించబోయేప్పటికి ఆవలించి నిద్దరోయాడు. అలిసిపోయాడు బాబుడని సరస్వతి నిదురలేపలేదు. కనుక బ్రహ్మచారికటిక దరిద్రుడుగానే మిగిలిపోయాడు.

దరిద్రుడు పెళ్ళికి వడగళ్ళ వానవడు తుందేమోనని భయంపడి పెళ్ళి ప్రస్తావన పైకితేవడం లేదు బ్రహ్మచారి.

బ్రహ్మచారికి ఇరవై ఆరున్నొక్కయేళ్ళు వెళ్ళిపోయాయి. ఒక విధంగా అతనిలో పెండ్లి చేసుకోవాలనే కోర్కె చచ్చిపోయింది. అది విరక్తికి మరొక రూపం. దారిద్ర్యానికి అదొక ఫలితం.

కవిగారి ఇంట్లో సాయంత్రం వరకు పొగ రాజని రోజులు చాలా వున్నవి.

"ఏం కవిగారూ! బ్రహ్మచారి ముదిరినా బెండకాయ ముదిరినా చిక్కే!" అన్నాడు ఒక మట్ట మధ్యాహ్నవేళ ఆ వూరు మున్సబుగారు.

ఆవేళ. క్రోసెడు దూరంలో వున్న ఒక గ్రామానికి వెళ్ళి అప్పటికి ఏదో సంభావనం తెచ్చుకొంటున్నాడు కవిగారు. ఏటి ఒడ్డున, మామిడితోపు వద్ద మున్సబుగారు కనుపించాడు. అట్లా కుశలించాడు.

మున్సబుగారు గ్రామ పెద్దలలో పెద్ద. స్థితిపరుడు. భోళామనిషి. కార్యవాది. అనుభవశాలి.

గ్రామంలో మున్సబుగారు ఎంత చెబితే అంతం మున్సబుగారిమూలకంగా గ్రామస్థులు కోర్టుల కెక్కడం మరచిపోయారు. ఎటువంటి తగాదాలను ఈయనే తీర్చివేస్తాడు. ఈయన తీర్పుకు తిరుగులేదు. ఉభయపక్షాలకు ఈయన నిష్పక్షపాతి వ్యవహార దక్షుడు.

పోట్లాడుకొనే పిల్లలు మున్సబుగారి పేరు చెబితేచాలు ఎటువాళ్ళటు పారిపోతారు.

"పెద్దలు పట్టి పట్టనట్టు వూరుకుంటే మరి చిక్కే!" చమత్కరించాడు కవిగారు.

"ఆ....హా....!" అనుకొన్నాడు మున్సబుగారు. మున్సబుగారికి కవిగారిపై అభిమానం అధికం. కవిగారు తెలివిగలవాడని ఆయన గట్టి నమ్మకం. వృద్ధిలోకి రావలసిన వాడని దృఢ విశ్వాసం.

తనకు వసేమీలేనప్పుడు కవిగారిని ఇంటికి పిలిపించుకొంటాడు మున్సబుగారు. కచేరి చావడివద్దకు కూడ పిలిపించి పది మందిలోను పురాణాలపై గోష్ఠి చేయించుకొంటాడు. పదిపద్యాలను చదివింపించుకొంటాడు.

చింతచెట్టు, కింద, చెరువుగట్టు మీద, గుడివద్ద-అన్నిచోట్ల అందరు కవిగారితో గోష్ఠులు కొనసాగించుకొంటారు. కవిగారు కలుపుగోలుతనంతో అందరిలో ఒకడవుతాడు.

కవిగారు, మున్సబుగారు ఊరివేపు బయలుదేరారు. పొవర పొరలు. మామిడితోపు. జాలవగట్టు చాటేంత వరకు ఇద్దరు ముభావంగానే వున్నారు.

ఇద్దరి మనసులలోను ఆలోచనలు మూగగా మెదులుతున్నవి.

"మీకళ్ళముందుపుట్టి మీకళ్ళముందు పెరిగిన వాడిని. వాకు వెనుక ఎవరూ లేరని మీకు తెలుసుగా! ఒళ్ళో ఒక్కగా నొక్క కవిగాణ్ణి. మీ అందరి ఆదరాభిమానాలతో బతుకుతున్న వాణ్ణి. పనొక్క ఇంటివాణ్ణిగా చేయండి....? పెద్దలు తలచుకొంటే...."

మున్సబుగారు కవిగారి ముఖంలోకి నిశితంగా చూశాడు. ఆయన మీసాలు నవ్వాయి.

తల వంకించి, నోవలు ఎగిరేనిమున్సబుగారి అభిప్రాయాన్ని అందరు బలపరిచారు. పరేవంటే పరే నన్నారు.

వూళ్ళోని పెద్ద తలలు పరీ "ఊఁ!" అంటు తల వూపితే ఇంకా ఎదురేముంటుంది?

కవిగారి గుండె భయంతో గుబగుబలాడింది. ఆశతో నవనవ లాడింది. పొడారిన ప్రేమ పరవళించింది. అనురాగం అందల మెక్కింది. ఆవేశం కూనిరాగం తీసింది.

ఆ రాత్రికిరాత్రే ఆబాలగోపాలానికి తను చేయబోయే పనిని బహిరంగ రహస్యం చేశాడు మున్సబుగారు. ఎందుకయినామంచిదనే అట్లా చేశాడు. ఆయనకు ద్రోహం జరగదనే విశ్వాసం ఆయనకు పూర్తిగావుంది. గ్రామంపైఆపాటి విశ్వాసం ఆయనకు లేకుంటే ఇంతవరకు రానిచ్చేవాడే కాదు. ఎప్పుడో అడ్డం తిరిగేది కథ.

మున్సబుగారు చేయదలచుకొన్నది విని బట్టతలలు 'ఔరా!'అన్నవి. నీలాటి రేవు "వహ్వా!" అంది. యువకులు "మనలాడివట్టు మరి!" అనుకున్నారు. పిల్లలు 'భలే భలే' మన్నారు.

ఎవరు ఎన్నివిధాల వ్యాఖ్యానించుకొన్నా బహిరంగరహస్యం రహస్యంగానే వుండిపోయింది. అందుచు తనకు వివాహమరెవరికీ ఈ విషయం తెలియదనే అనుకొన్నారు. ఈ విషయంలో ఇంత కట్టడి కట్టుదిట్టంగా వర్తడడం చూచిన అసలు కథానాయకుడు కవిగారే ముక్కుపై వేలిడుకొన్నాడు!

మున్సబుగారు వెళ్ళింది తోటలోని తవిటయ్యగారింటికి. తవిటయ్యగారు ఫలానా వూరి మోతుబరి రైతులలో ఒకడు. నిజేపంవంటి మాగాణిగడ్డ ఓ పాతికెకరాలు, మామిడి తోట లొక పదెకరాలు, అదిగాక పెట్టమరో నాలుగరకలు వున్నదాయనకు, రొక్కం ఒక అర 'ఆ' వారం వరకు వుండివుండవచ్చునని గ్రామస్థుల భావన.

తవిటయ్య మాటకారి, వ్యవహార్త. ఆవూళ్ళలో బాగావలుకుబడివున్నవాడు. చుట్టూ పది మంది ఎప్పుడు వుంటారు. పొలాల వ్యవహారాలన్నీ వ్యయంగా, చూసుకొంటాడు. అయనకు వాడకు రాలుగా, వంశోద్ధారకురాలుగా లేక లేక కలిగిన ఒక్కగా నొక్క కూతురు మాత్రమే వున్నది.

ఆ కూన వెంకట లక్ష్మి నామధేయురాలు. అయిదవ తరగతి వరకు వూరిబడిలో చదివింది. వ్యక్తురాలయాక ఇంటివద్దనే తెలుగు. ఆంగ్లం సంగీతంచెప్పించుకొంది. చక్కటి వర్ణనలతో చకచకా పెరిగి పెళ్ళికి కూర్చున్నది.

తవిటయ్యగారికి కావలసినంత బంధుకోటివుంది. బంధువులలో ఎవరితోను నియ్యమందిదానికి ఆయన సిద్ధంగాలేదు కాటివద్ద గుంటనక్కలవలె వాళ్ళంతా తన అస్థికోరకే శాచుకు కూర్చున్నారనేది ఆయన అభిప్రాయం కనుక చుట్ట పక్కాలతోకాక దూరపు బంధుత్వాన్ని పరిపరచుకోవాలని ఆయన సంకల్పం.

ఆరేడు మాసాలక్రితం ఒకసారి రాచకార్యంపై నట్టుల వెళ్ళాడు తవిటయ్యగారు అక్కడికేఅదేకార్యార్థం మున్సబుగారూ వచ్చాడు.

పొగాకు పాయబ్బావారా ఇద్దరకు పరిచయమయింది. పరిచయం పరిధి విల్లింది. ఆ పనలూ, ఆరాత్రికూడ ఒక రొక్కరు విడువకుండా ఒక కంచంలో తిని ఒక మంచంపై పడుకొన్నంతగా కాలక్షేపించారు. ఆత్మీయతను పంచుకొన్నారు.

ఒకరి ఊరిపరిస్థితులను ఒకరు, ఒకరి స్థితిగతులను ఒకరు, ఒకరి గౌరవాన్ని ఒకరు కొలుసుకొన్నారు, ఒకర్నొకరు అర్థంచేసుకొన్నారు.

ఈ సందర్భంలోనే తవిటయ్యగారు గారు తనకు ఒక్కగానొక్క ముద్దుల పట్టి ఉన్నట్టు, గుణవంతుడు, స్థితిపరుడు అయిన వరుడు కావలెనన్నట్టు మున్సబుగారి కెరుకపరిచాడు, అటువంటి సంబంధం ఏదయినా ఎరుకలోకివస్తే తనను చాటిపోనియ వన్నట్టు మున్సబుగారిచేత చేతిలో చేయి వేయించుకున్నాడు తవిటయ్యగారు.

"మాట నిలబెట్టుకోవాలండోయ్ మున్సబుగారూ" అన్నాడు హెచ్చరికగా వీడ్కోలుతో తవిటయ్యగారు.

ఆరుగో ఆ మాటను పట్టుకొని మున్సబుగారు ఇప్పుడు ఆ వూరు వెళ్లాడు. కవిగారిని గురించి తవిటయ్యగారికి చెప్పాడు. చాలాచాలాచెప్పాడు చాలా బాగావచ్చింది తవిటయ్యగారికి ఈ సంబంధం.

పిల్లతో ఫలహారం ఇప్పించాడు మున్సబుగారికి తవిటయ్యగారు. పిల్లను చూచి, కవిగారిని తలచుకొని దీర్ఘంగా నిశ్వసించాడు మున్సబుగారు.

ఆ మూడవనాడే పిల్లణ్ణిచూడ్డానికి పిల్లవాలూకువారు బయలుదేరేట్టు చేసి వ్యోగ్రామం వల్చాడు మున్సబుగారు

* * *

అనుకున్నట్టే మూడవనాడు కవిగారిని చూడడానికి నలుగురు పెద్దలతోవచ్చి తవిటయ్యగారి కాసేశ్వారు.

ఒకరి ఊరివరిస్థితులను ఒకరు, ఒకరి స్థితిగతులను ఒకరు, ఒకరి గౌరవాన్ని ఒకరు కొలుసుకొన్నారు, ఒకర్నొకరు అర్థంచేసుకొన్నారు.

ఈ సందర్భంలోనే తవిటయ్యగారు గారు తనకు ఒక్కగానొక్క ముద్దుల పట్టి ఉన్నట్టు, గుణవంతుడు, స్థితిపరుడు అయిన వరుడు కావలెనన్నట్టు మున్సబుగారి కెరుకపరిచాడు, అటువంటి సంబంధం ఏదయినా ఎరుకలోకివస్తే తనను చాటిపోనియ వన్నట్టు మున్సబుగారిచేత చేతిలో చేయి వేయించుకున్నాడు తవిటయ్యగారు.

"మాట నిలబెట్టుకోవాలండోయ్ మున్సబుగారూ" అన్నాడు హెచ్చరికగా వీడ్కోలుతో తవిటయ్యగారు.

ఆరుగో ఆ మాటను పట్టుకొని మున్సబుగారు ఇప్పుడు ఆ వూరు వెళ్లాడు. కవిగారిని గురించి తవిటయ్యగారికి చెప్పాడు. చాలాచాలాచెప్పాడు చాలా బాగావచ్చింది తవిటయ్యగారికి ఈ సంబంధం.

పిల్లతో ఫలహారం ఇప్పించాడు మున్సబుగారికి తవిటయ్యగారు. పిల్లను చూచి, కవిగారిని తలచుకొని దీర్ఘంగా నిశ్వసించాడు మున్సబుగారు.

ఆ మూడవనాడే పిల్లణ్ణిచూడ్డానికి పిల్లవాలూకువారు బయలుదేరేట్టు చేసి వ్యోగ్రామం వల్చాడు మున్సబుగారు

* * *

అనుకున్నట్టే మూడవనాడు కవిగారిని చూడడానికి నలుగురు పెద్దలతోవచ్చి తవిటయ్యగారి కాసేశ్వారు.

కథమ అసాంతం విని, చెవులు రిక్కించి తన్తూలే, చెరువుగట్టుపై గుడ్డగూడు కడుక్కోవాలి. రండి, పోలిగాణ్ణి చూపించు! రంగడూ! తుళ్ళకట్ట ఊడదీశావా?" అంటూ హడావుడి చేశాడు కవిగారు.

ఉపాహారానంతరం ఒకరి కొకరు పరిచయించబడ్డారు. తదనంతరం మున్సబుగారు, పెద్దలు, తవిటయ్యగారు పెద్దలు పక్షాన కట్టుకథలు పరిపారు సుంచి చెప్పలు చప్పుంచబడ్డాయి. కవిగారి పాలుగూరి అయవ్యయాలు కూడా సగటుగా చెప్పబడ్డాయి.

సాయంత్రం పెళ్ళి పెద్దలు వెళ్ళిపోయేప్పుడు గ్రామస్థులు సాగనంపడానికి వచ్చారు. అగ్రాచారువు గట్టు ఎక్కిన తరువాత నల్లె వాటులు పరిసేసుకొంటూ ఓ క్షణం నిలిచారు.

"ఇంచాక మీరు కవిగారి భూమి ఎటువేపు ఎంత వున్నదీ అని అడిగారు కదూ? చూడండి. ఈ తూర్పున అదుగో ఆ చూపు ఆనే మేర ఈ చెరువు కట్టింది మాగాణి సాగంతా వీరదే..." అంటూ చేతికర్రతో అటూ ఇటూ రెండు వూపులు ఊపాడు మున్సబుగారు.

"అక్కరేదు ఇందాకే అట్లా అడిగినందుకే వాటు కరచుకున్నాను!" అన్నాడు మున్సబుగారి చెవిలో తవిటయ్యగారు. మున్సబుగారు దక్షిణంగా తిరిగి ఇంకా పరోక్షపోతుండగా

* * *

అంగరంగ వైభవంతో కవిగారి కల్యాణ మయింది

కవిగారి వైభవాన్ని, వైభోగాన్ని, వారి మాంధాతమా పేరోళ్ళ పొగడుమా ఊరూవాడా పెళ్ళికి తరలి వెళ్ళి పిల్లను తీసుకు వచ్చి వచ్చేశారు.

స్వగ్రామంలో-కవిగారి భార్య వూరి పాకముందు పాదం మోపవలసి వచ్చింది.

"ఇక్కడ గించుతున్నారేమిటి!" అన్నారు. పిల్లతో వచ్చిన పెద్దలు.

"ఇదే కవిగారి కంచుకోట"అన్నాడు మున్సబుగారు.

"మొన్న మేమొచ్చినప్పుడుచూచిన లోగిలి ...."

"అది మాది" అంటూ ముందుకు వచ్చాడు రెడ్డిగారు.

"ఆ వద్దు మావిలే!" అన్నాడు నాయుడమ్మ.

"అవును మాయ్....!" అన్నాడు నగుళ్ళ పెద్ద.

"కవిగారు కప్పుకొన్న బంగరు జరీ పరిగంచు పట్టుకండువా వాకు వా పెళ్ళిలో అత్తారు పెట్టింది!" అంటూ ఒక కాపు యువకుడు చకచకా వచ్చి కవిగారి వస్త్రాటును కాస్తా లాగేసుకొన్నాడు.

"మొన్న మీరు తిన్న పళ్ళన్నీ పీరు సాయిబుగారి వంకు విరాళం!"

"ఆ పొగాకుకోవటి పేరయ్య నెట్టగారిది!"

అంత పల్చుమోసం జరుగుతుందని ఆ పెళ్ళి పెద్దలు కలలోకూడా ఊహించకొని వుండరు. వాళ్ళ గాలిమేడలన్నీ కూలిపోయాయి. రాని తో వాళ్ళు కస్సు మన్నారు, గ్రామస్థులు బుస్సు మన్నారు.

పరిస్థితులు విషమించే సూచనలు కనుపించగా నిదానంగా పెళ్ళికూతురు ముందుకొచ్చాడు మున్సబుగారు.

"అమ్మాయీ! చదువూ సంస్కారం కలదానివి. ఆలోచించు. మేము నీకు మంచిగానే వేయారు అబద్ధాలాడాము. కవిగారి కల్యాణం కానిచ్చాము. కవిగారు బంగారం. ఎందువా ఆయనకు వంక లేదు. మా గ్రామం అంతా కవిగారి వెనుక వుంది. ఆయనకు పరస్వతి కటాక్షమే వుందిగాని లక్ష్మి కటాక్షం కొరవయింది. ఆయన కల్యాణంతో ఆయన కటిక దారిద్ర్యం కూడా తొలగిపోనే ఉద్దేశంతోనే ఇంత నాటకం ఆడాం. సాక్షాత్తు లక్ష్మీదేవివయిన నీవే కదలివచ్చావు. కవిగారు దరిద్రుడయిన కారణంగా కేవలం ఆయన దారిద్ర్యం తొలగించడానికే గ్రామమంతా ఒక్కటై ఈ నాటకమాడాం. గ్రామమంతా కవిగారిని ప్రేమిస్తుంది. నీవు తలివిగలదానవు. ఆలోచించు...." అంటూ తుండుతో కళ్లొత్తుకున్నాడు మున్సబుగారు.

కవిగారి భార్య లక్ష్మి క్షణం ఆలోచించింది. ఆమె నేత్రాంచలాలలో కన్నీరు నిండింది. భర్తలోకి చూసింది. ఆయన నేత్రాలలో కన్నీరు! ఆమె చిరునవ్వింది. కవిగారి పాదాన్ని తొక్కింది. చేతి చిటికెన వ్రేలిని పట్టుకొని ఆ పూరింటి గుమ్మంలోంచి లోపల కెళ్ళిపోయింది!

అడుసుమిల్లి పూర్ణచంద్రరావు

ఆరోగ్య శాఖ కార్యక్రమాలు

(రేపటి తరువాయి)

నివారించటం, అరికట్టటం, పారిశ్రామిక కార్మికుల ఆరోగ్యంవంటి ముఖ్యమైన రంగాలు చాలా వాటిలోగూడా కృషి చేస్తుంది. ఈమె ఎప్పుడు ఎక్కడ ఏ పని చేస్తున్నప్పటికీ, ఆమె నిర్వహించే ఈ విస్తృత కార్యకలాపాలన్నిటిలోను అంతర్భాగంగా ఆరోగ్యానికి సంబంధించిన విద్య ఉండనే వుంటుంది ఈ సర్వులు నిర్వహించే ఈ కార్యక్రమాల ప్రాముఖ్యాన్ని గురించి వేరే వివరించనవసరంలేదు.

ఈ బహుముఖ విధులను నిర్వహించటానికి ఈమె స్వంత కార్యక్రమాన్నొకదాన్ని నిర్ణయించుకుంటుంది. తాను సేవచేసే ప్రజల వస్తువులనూ, పరిసర పరిస్థితులనూ, ప్రజల ఆర్థిక సాంఘిక స్థితిగతులనూ ఆరోగ్య విషయాలలో వారి దృక్పథాన్నీ - ఈ అంశాలన్నిటినీ దృష్టియందుంచుకొని ఈమె తాను నిర్వహించవలసిన పనిని నిర్ణయిస్తుంది.